


# నీటి మీద రాతలు

కొండవీటి సత్యవతి

ఉదయం పది గంటలు కావస్తోంది. భవాని ఉరుకులు పరుగులతో బస్‌స్టాప్ వేపు నడుస్తోంది. ఒక చేతిలో పాప. ఇంకో చేతిలో బాస్కెట్. బాస్కెట్ నిండా పాప బట్టలు, పాలు, నీళ్ళు. నడవలేక ఆయాసపడుతోంది. ముఖమంతా చెమటలు పట్టి, చెంపల మీదుగా ధారగా కారుతోంది.

బాస్కెట్ కిందపెట్టి పాపను రెండో చేతిలోకి మార్చుకుంది. మళ్ళీ నడక. ఈ బస్‌స్టాప్ వందమైళ్ళ దూరంలో ఉన్నట్టన్పిస్తోంది. ఎంత నడిచినా రాదేమిటి? చివరికి బస్‌స్టాప్‌లో కొచ్చింది. కిటకిటలాడుతోంది. రోజు అంతే. ఒక చేతిలో బుట్ట. ఇంకో చేతిలో పాపతో ఆ బస్ ఎక్కడం అంటే భవానీకి నరకం అంచులకు వెళ్ళినట్టుంటుంది. తీరా బస్ ఎక్కాక బాలన్స్‌డ్‌గా నిలుచోలేక భరతనాట్యం చెయ్యాల్సిందే. ఎవరైనా దయతలచి సీటు ఇస్తే 'హమ్మయ్య' అని కూర్చుంటుంది. లేకపోతే అంతే.

ఒక రోజు డ్రైవర్ సడన్ బ్రేక్ వేసాడు. కిందపెట్టిన బుట్ట తిరగబడిపోయి పాలసీసా దొర్లుకుంటూ బయటకెళ్ళిపోయింది. చచ్చినట్టు బస్‌దిగి, ఇంటికెళ్ళి మళ్ళీ పాలు కాచి, సీసాలో నింపుకొని ఆటోలో బయలుదేరి పాపను కేర్‌సెంటర్‌లో దింపేసి, ఆఫీసుకొచ్చేసరికి పన్నెండు దాటిపోయింది. అరపూట సెలవుపెట్టినాగాని సెక్షన్ హెడ్ గొణుగుతూనే వున్నాడు. చెత్త కామెంట్స్ చేసాడు. పళ్ళ బిగువున బాధను, కన్నీళ్ళను అదిమిపెట్టి పనిలో మునిగిపోయింది.

తను దిగాల్సిన స్టేజి వచ్చింది. రెండు చేతులూ ఖాళీలేక బాలెన్స్ కుదరక తాగిన వాడిలా ఊగుతూ బస్ దిగింది. టైమ్ పదిన్నరైపోయింది. గబగబ అడుగులేసుకుంటూ కేర్ సెంటర్ కెళ్ళి పాపను దించేసి, ఆయాతో జాగ్రత్తలు చెప్పి ఆఫీసుకొచ్చేసరికి పదినలభై దాటుతోంది. రిజిస్టర్‌లో సంతకం పెట్టి గుండెల్నిండా గాలి పీల్చుకుంది. ఒళ్ళంతా నిస్తేజంగా, నీరసంగా అన్పించి ఓ కప్ టీ తాగితే బావుండుననుకుంది గానీ సెక్షన్ హెడ్ గొణుగుడు గుర్తొచ్చి మెల్లగా సెక్షన్ వేపు నడిచింది భవాని.

ఫైళ్ళు ముందేసుకుని వాటిల్లో మునిగిపోయింది. ఎంత చేసినా తరగని పని. రోజూ ఫైళ్ళు పెడుతున్నా ఏ పనీ జరగడం లేదంటాడు సెక్షన్ హెడ్. ఏమాత్రం ఛాన్స్ దొరికినా "ఈ ఆడవాళ్ళతో ఇదే బాధ. ఏమన్నా అంటే కడవల కొద్దీ కన్నీళ్ళు కార్చేస్తారు. ఆడవాళ్ళు ఉద్యోగాల్లో కొచ్చాక చచ్చే చావొచ్చింది కదా!"- నోటికి ఏది వస్తే అది వాగుతుంటాడు.

ఓ రోజు టైపిస్టు శ్యామలని ఎన్ని మాటలన్నాడు. పొగబండిలాగా సిగరెట్ పొగ వదులుతుంటే భరించలేక-

"సర్! నాకు సిగరెట్ పొగ పడదండి. ఆ పొగ పీలిస్తే ఆయాసమొస్తుంది" అంది శ్యామల.

"అయితే ఏం చేయమంటావ్? సిగరెట్ మానేయమంటావా? మీతో ఇదే చిక్కు. మీరిద్దరూ సెక్షన్ కొచ్చాక మా స్వేచ్ఛ పోయింది. సరదాగా మాట్లాడుకోడానికి లేదు. హాయిగా సిగరెట్ తాగడానిక్కూడా నోచుకోలేదా? అయినా ఆడవాళ్ళు నా సెక్షన్ కొద్దయ్యా అంటే నా మొగుడు విన్పించుకోడు" అంటూ గయ్‌మని అరుస్తుంటే...

"అదేంటండి అలా మాట్లాడతారు? ఆవిడ ఆరోగ్య పరిస్థితి చెప్పింది. దాంట్లో తప్పేంవుంది? ఆడవాళ్ళు ఆడవాళ్ళు అంటూ ఎందుకలా నోరు పారేసుకుం

టారు? మేం పని చెయ్యడం లేదా? సరదాగా మాట్లా డుకోవడం అంటే మా గురించి చెత్త జోకులేసుకుం టూ అసభ్యంగా మాట్లాడుకోవడమే కదా!" అంది భవాని ఒళ్ళుమండి.

ఆ దెబ్బతో నోరు మూసుకున్నాడు. అతని మాట ల్ని భవాని ఎపుడూ ఖండిస్తూనే వుంటుంది. లోప ల్లోపల భవాని అంటే కొంచెం భయమే. అది బయ టక్కనబడకుండా, సెక్షన్ హెడ్ హోదాలో ఏదో ఒక టి నసుగుతూనే వుంటాడు.

టైమ్ పన్నెండున్నర దాటింది. చేతిలో ఫైలు రాయడం పూర్తిచేసి దాన్ని సెక్షన్ హెడ్ టేబుల్ మీద పెట్టింది.

"భవానీ! నిన్న నేనిచ్చిన కరెంట్ పుటప్ చేసావా?" అన్నాడు.

"లేదండి! లంచ్ తర్వాత చేస్తాను. మైన్ ఫైల్ రికార్డ్సు నుండి తేవాలి. అందుకే ఆలస్యం అయిం ది" అంది.

"అదెలా! అర్జంటని చెప్పాను కదా! పైన నా మొగుడూరుకోడు కదా! వెళ్ళు. రికార్డ్సు కెళ్ళి ఆ ఫైలు తీసుకొచ్చి పెట్టేయ్" అన్నాడు ఆమెవైపు చూడకుండానే.

"లంచ్ తర్వాత చేస్తానని చెప్పాను కదండి! ఇపు డు మా పాప దగ్గరికెళ్ళి రావాలి. పాపకి వంటో బావుండలేదు" అంది మర్యాదగానే.

"ఆఫీసు టైములో ఆఫీసు పనే చెయ్యాలి. మీ పాపకి బాగోకపోతే శెలవు పెట్టాల్సింది. నువ్వు సెక్ష న్ పని చెయ్యకపోతే పైన నేను మాట పడాల్సి వస్తుంది" అంటూ రుసరుసలాడ్డం మొదలుపెట్టాడు.

అపుడే భవాని ఫ్రెండ్ పద్మజ సెక్షన్‌లో కొచ్చింది. భవాని ముఖం చూడగానే ఏదో గొడవైందని ఆమెకి అర్థమైంది.

"ఏంటి భవానీ! ఏమైంది" పద్మజ అడిగింది.

భవాని ఏం మాట్లాడకుండా బాగ్ తీసుకుని "పద పద్మా! లంచ్ కెళదాం" అంది.

ఆమె కళ్ళల్లోకి నీళ్ళొచ్చాయి. జల జలా పాప తలమీద రాలాయి. ఇదేమీ అర్థం కాని పాప హాయిగా పాలు తాగుతూ అమ్మ వెచ్చని గుండెల్లో నిద్రపోయింది.

"అంటే నా మాటకేం ఖాతరు లేదా? ఫైలు పెట్టమంటే లంచ్ కెళతానంటావేమిటి?" గుడ్లురు ముతూ అన్నాడు సెక్షన్ హెడ్.

"ఏంటండి! ఇందాకట్నుంచీ చూస్తున్నాను. మీ నో టి కొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఆ ఫైలు నేనిపుడు పెట్టను. లంచ్ తర్వాతే పెడతాను. పదవే వెళదాం" అంటూ సెక్షన్ నుండి విసురుగా వచ్చేసింది.

సెక్షన్ హెడ్ శివాలు పూనినట్టు అరవడం మొదలె ట్టాడు.

"రానియ్! చెబుతాను. ఆఫీసర్‌కి కంప్లయింట్ చెయ్యాల్సిందే. రోజు రోజుకి మితిమీరిపోతోంది. ఈ విడొక్కత్తే కన్నట్టు చేస్తోంది. రేపట్నుంచీ లంచ్ టైములో బయటకెలా వెళుతుందో నేనూ చూస్తా ను"- ఇంకా ఏవో అవాకులూ చెవాకులూ పేలుతూనే వున్నాడు.

భవాని, పద్మజ కలిసి కేర్ సెంటర్ కెళ్ళారు. పాప భవానీని చూడగానే ఆయా చేతుల్లోంచి మీద కు రికింది. అక్కడే స్టూల్ మీద కూలబడి పాపకి పాలి వ్వడం మొదలుపెట్టింది.

"ఏం ఉద్యోగాలో ఏంటోనే. కనీసం పాపకి కడుపు నిండా పాలివ్వడానికి కూడా టైముండదు. చూసావు గా వాడు ఎలా మాట్లాడుతున్నాడో! నేను రోజూ ఈ టైముకి ఇక్కడికొచ్చి పాపకి పాలిస్తానని తెలుసు. అయినా కావాలనే ఆ టైముకి ఏదో ఒకటి పుర మాయిస్తుంటాడు. రోజూ ఇదే గోల" అంది భవాని.

ఆమె కళ్ళల్లోకి నీళ్ళొచ్చాయి. జలజలా పాప తల మీద రాలాయి. ఇదేమీ అర్థం కాని పాప హాయిగా పాలు తాగుతూ అమ్మ వెచ్చని గుండెల్లో నిద్ర పోయింది.

అక్కడున్న పిల్లల్తో ఆడుకుంటున్న పద్మజ-

"ఊరుకోవే! వాడి వాగుడు పట్టించుకోకు. వాడికి మన బాధ ఎలా అర్థమవుతుంది. వాడూ పిల్ల ల్ని కంటే అర్థమౌతుందేమో!" అంది నవ్వుతూ.

భవానీకి ఫక్కున నవ్వాలనిపిం చింది. ఆపుకోలేక నవ్వేసింది. ఆఫీసర్ పేపర్లోంచి తల బైటికి పెట్టి నవ్వుతున్న భవానీవైపు చూడ్డంతో ఆమె రూమ్‌లో నుండి బయటకెళ్ళిపోయింది.

పాపని పడుకోబెట్టి టవల్ కప్పింది. తన ఎర్రటి చిన్ని పెదవు ల్ని కదుపుతూ నిద్రపోతోంది పాప. ఇద్దరూ అక్కడే లంచ్ చేసారు.

"అవునే భవానీ! మన వాళ్ళు మాతృదేవతలనీ, మాతృమూర్తులనీ పెద్దపెద్ద పదాలు వాడతారు కదా! అసలు వీళ్ళకి మాతృత్వమంటే గౌరవముందా? పిల్ల ల్ని కనే ప్రాసెస్‌లో ఆడవాళ్ళు ఎన్ని కోల్పోతారో, ఎంత త్యాగం చేస్తారో వీళ్ళకి ఎందుకు అర్థం కా దూ?" పద్మజ అన్నం తింటూ అంది.

"అయ్యో పిచ్చి పద్మా! వీళ్ళకి ఇంత ఇంగితముంటే మనకెందుకిన్ని కష్టాలు? మా ఆయన్నే తీసుకో! స్కూ టరుంది కదా! ఉదయం పాపని నన్ను ఆఫీసు దగ్గర దింపొచ్చు. దింపడు. నీతో పెట్టుకుంటే నాకాలస్యమై పోతుంది అంటాడు గాని తాను కూడా ఇంటి పనిలో నూ, వంట పనిలోనూ కొంత సహాయపడితే ఇద్దరం సుఖంగా టైముకి బయలుదేరొచ్చు. కాని అలా అ నుకోడు. అలాంటి ఆలోచనలు రా వో రానీయరో తెలియదు" అంది.

"మీ ఆయన మరీ ఘోరమే. ఇంటెడు చాకిరీ చేసి పిల్లని మోసుకుని బస్సులో ఎలా వెళతా వనే ఆలోచనే లేదు. నిన్ను చూస్తుంటే పెళ్ళంటేనే భయ మేస్తుందే బాబూ" అంది పద్మజ.

"అందరూ ఇలా వుంటారా? సుగుణ వాళ్ళాయన విషయం మనకు తెలుసుకదా! అతనికి ఇంటి పను ల విషయంలో వివక్ష వుండదు. నిజంగా వాళ్ళిద్దరి మధ్య గొప్ప అవగాహనుంది" అంది భవాని.

"నిజమే! వాళ్ళు మొగుడూ పెళ్ళాల్లాగా అన్పిం చరు. మంచి స్నేహితుల్లా వుంటారు".

"సరేలే! ఇంక వెళ్దాం పద! మా వాడు అసలే పెనం మీద వడ్ల గింజలా పేల్తున్నాడు"- ఆయాకి పాప జాగ్రత్తలు చెప్పి బయల్దేరారిద్దరూ.

*** *** ***

భవాని సెక్షన్‌లోకి వెళ్ళేసరికి హెడ్ సీట్లో లేడు. వెళుతూనే నిన్న అతనిచ్చిన లెటర్ బయటకు తీసిం ది. నిజానికి అదేమంత అర్జంట్ లెటర్ కాదు. ఆమె ను సతాయించాలన్నదే అతని ఉద్దేశమని చక్కగానే అర్థమవుతోంది. ఈ లెటర్ పని ఎలాగైనా పూర్తిచే యాలనుకుంటూ, రికార్డ్సుకు వెళదామని లేవబో తుంటే ఆఫీసర్ పిలుస్తున్నాడంటూ అటెండర్ వచ్చాడు.

'ఎందుకై వుంటుందా?' అనుకుంటూ ఆఫీసర్ కేబి న్ కెళ్ళింది భవాని.

చదువుతున్న పేపర్ కిందపెట్టి- "ఏంటి భవానీ! మీ హెడ్ చెప్పిన పని చెయ్యనన్నావట. నీ మీద నోట్ రాసి పంపాడు" అడిగాడు ఆఫీసర్.

భవాని ఆశ్చర్యపోయింది. ఇంత చిన్న విషయానికి నోట్ రాసిపంపాడా?

"లేదు సర్! చేయననలేదు. లంచ్ తర్వాత చేస్తాన న్నాను" అంది.

"నువ్వు రోజూ ఆలస్యంగా వస్తావని, పన్నెండింటికి బయ టకెళ్ళిపోతావని అంటున్నాడు నిజమేనా?" ఎంక్వయిరీ మొద లుపెట్టాడు.

భవానీకి అసహ్యం వేసింది. కోపంతో ఒళ్ళు రగిలిపోయింది. అయినా తమాయిం చుకుని-

"నేను రోజూ ఆలస్యంగా వస్తాననడం అబద్ధం. మూడు రోజులు ఆలస్యంగా వస్తే మీరెలాగూ ఓ సి. ఎల్ కట్ చేస్తారు. ప్రతి రోజు పన్నెండు గంటలకే బ యటకు వెళ్ళిపోతాననడం కూడా అబద్ధమే. లంచ్‌కి పదిహేను నిముషాలు ముందు మాత్రమే వెళతాను. అదీ మా పాప దగ్గరికి వెళతాను" అంది మెల్లగానే.

"ప్రతి రోజు అలా వెళ్ళిపోతే పనెలా అవుతుంది? పర్సనల్ విషయాలు ఆఫీసు పనికి అడ్డం రాకూడ దు. నాకు డిసిప్లిన్ ముఖ్యం. ఇలాంటి కంప్లయింట్స్ ఇంకోసారి వస్తే బావుండదు. అర్థమైందా? ఇంక వెళ్ళొచ్చు"- విసురుగా అని పేపర్‌లో తల దూర్చేసుకున్నాడు.

భవానీ ఒళ్ళంతా కంపించింది. 'ఎంత నిర్దయగా మాట్లాడాడు. వీళ్ళు మనుషులేనా? తాను మెటర్నిటీ లీవ్ నుండి ఈ నెల్లోనే జాయినైందని కాని, తను పాపకి పాలివ్వాలని గాని వీళ్ళకి తెలియదనుకోవా లా? తెలిసి ఎందుకంత క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. పది నిముషాలు పాపకి పాలివ్వనియ్యకుండా తనని కట్టడి చేస్తున్నారు? అయినా తన పిచ్చి గాని తన బాధ వాళ్ళకెలా అర్థమౌతుందిలే' అనుకుంటూ ఆ రూమ్ లోంచి బయటపడబోతూ అప్రయత్నంగా పేపర్‌వైపు చూసి ఆగింది భవాని.

**Breast feeding is best feeding** అని పెద్ద అక్షరాలతో రాసివుంది.

'అపుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమైన సంపూర్ణాహారం. తల్లుల్లారా! మీ బిడ్డని తల్లిపాల నుండి దూరం చేయకండి'

ఇంకా ఏమిటేమిటో రాసి వుంది. ముఖ్యమంత్రి, గవర్నర్‌లాంటి ప్రముఖుల ఫోటోలు కూడా వున్నాయి.

భవానీకి ఫక్కున నవ్వాలన్పించింది. ఆపుకోలేక నవ్వేసింది కూడా. ఆఫీసర్ పేపర్లోంచి తల బైటికి పెట్టి నవ్వుతున్న భవానీవైపు చూడ్డంతో ఆమె రూమ్ లో నుండి బయటకెళ్ళిపోయింది.

ఆ రోజు అంతర్జాతీయ తల్లిపాల దినోత్సవమని ఆఫీసర్‌కి తెలియదు. భవానీకీ తెలియదు. ●